


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

ఆదివారం ఏప్రిల్ 28 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - బహళ పక్షంతిథి:చవితి ఉ6.26 వరకు తదుపరి పంచమివారం:ఆదివారం (భానువాసరే ) నక్షత్రం:మూల రా2.49 వరకుయోగం:శివం రా12.45 వరకుకరణం:బాలువ ఉ6.26 వరకు తదుపరి కౌలువ సా6.04 వరకువర్జ్యం:ఉ10.47 - 12.23 మరల రా1.12 - 2.49దుర్ముహూర్తము:సా4.33 - 5.23అమృతకాలం:రా8.24 - 10.00రాహుకాలం:సా4.30 - 6.00యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 203 వైఎస్ఆర్/కడప ఆదివారం 28 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 203 YSR/KADAPA Sunday, 28 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## జైల్లో కేజ్రీవాల్ ఆరోగ్యంగానే..: ఎయిమ్స్ మెడికల్ బోర్డు

దిల్లీ: ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు లో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తిహాడ్ జైల్లో

ఉన్నారు.టైప్-2 డయాబెటీస్‌తో బాధ పడుతున్న ఆయన ఆరోగ్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ క్రమంలోనే కోర్టు ఆదేశాల మేరకు ఎయిమ్స్ (%అ××మీ%)కు చెందిన ఐదుగురు సభ్యుల మెడికల్ బోర్డు శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు ధ్రువీకరించినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.దాదాపు అరగంట పాటు ఎయిమ్స్ వైద్యులు సీఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. 'కేజ్రీవాల్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న మందులనే కొనసాగించాలని మెడికల్ బోర్డు సూచించింది. మెడిసిన్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో పాటు ఆయనకు రెండు యూనిట్ల ఇన్సులిన్ డోసును కొనసాగించాలని తెలిపింది" అని సదరు వర్గాలు వెల్లడించాయి. వారం తర్వాత ఈ బృందం సీఎంను మరోసారి పరీక్షించనున్నట్లు పేర్కొన్నాయితన వ్యక్తిగత వైద్యుడితో రోజూ వీడియో మాధ్యమంలో సంప్రదించే అవకాశాన్ని కల్పించాలని ఇటీవల కేజ్రీవాల్ దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీన్ని ఈడీ వ్యతిరేకించింది. ఆరోగ్య కారణాల కింద బెయిల్ పొందేందుకే చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటున్నారని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. దీనిపై వాదనలు విన్న



న్యాయస్థానం.. కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చింది. అయితే, ఆయనకు క్రమం తప్పకుండా ఇన్సులిన్ అవసరమా?, ఇతర ఆరోగ్య సమస్యలేమైనా ఉన్నాయా? అని పరీక్షించేందుకు వైద్యుల కమిటీని ఏర్పాటుచేయాల్సిందిగా దిల్లీ ఎయిమ్స్‌ను ఆదేశించింది. ఈ కమిటీ తాజాగా ఆయన ఆరోగ్య పరిస్థితిని పరీక్షించింది.

## ఈ 20 ఏళ్లలో నా జుట్టు కూడా మారింది కానీ..: సుందర్ పిచాయ్

వాషింగ్టన్: ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ లో ఉద్యోగం సంపాదించడం టెకీలకు ఓ కల. అలాంటి సంస్థకు భారత్ నుంచి వెళ్లిన ఓ కుర్రాడు ఏకంగా సీఈఓ అయ్యాడు.ఒక ఉద్యోగిగా చేరి, దానిని నడిపించే స్థాయికి ఎదిగాడు. ఆయనే సుందర్ పిచాయ్ తన 20 ఏళ్ల గూగుల్ ప్రస్థానాన్ని వెల్లడిస్తూ తాజాగా ఇన్‌స్టాగ్రాంలో పెట్టిన పోస్టు ఆకట్టుకుంటోంది.''ఏప్రిల్ 26, 2004.. గూగుల్‌లో నాకు మొదటిరోజు. అప్పటి నుంచి ఎన్నో మార్పులు వచ్చాయి. సాంకేతికత, మా ఉత్పత్తులను వినియోగించే వారి సంఖ్య..ఇలా ఎంతో మారింది. అలాగే నా జుట్టు కూడా. ఈ 20 ఏళ్లలో మారని అంశం ఒకటి ఉంది. ఆ అద్భుతమైన కంపెనీలో పనిచేస్తున్నప్పుడు నేను పొందే థ్రిల్ ఇప్పటికీ మారలేదు. ఇందులో భాగమైనందుకు నేను ఎంతో అదృష్టవంతుడినని భావిస్తున్నాను" అంటూ '20' నంబర్ ఉన్న చిత్రాన్ని షేర్ చేశారు. 2004లో ప్రొడక్ట్ మేనేజర్‌గా చేరిన నాటిది, ప్రస్తుత ఐడీ కార్డును పంచుకున్నారు. ఈ పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటోంది. మీ జుట్టు తగ్గింది.. గూగుల్ ఆదాయం పెరిగిందని ఒకరు చమత్కరించారు. మీరు నా రోల్ మోడల్ సర్, మీ నిబద్ధత గొప్పది అంటూ మరికొందరు పోస్టులు పెట్టారు.ఒక సాధారణ ఉద్యోగిగా గూగుల్‌లోకి అడుగుపెట్టిన సుందర్ పిచాయ్(ఆ





సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్, గూగుల్ డ్రైవ్ ఇలాంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలన్నీ ఆయన ఆలోచనల నుంచే పుట్టుకొచ్చాయి. ఆ కష్టానికి ప్రతిఫలంగా 2015లో ఆయనకు సీఈవో పదవి దక్కిన సంగతి తెలిసిందే.

## నేను రాజకీయాల్లోకి రావాలని దేశమంతా కోరుకుంటుంది'

డెహ్రాడూన్: ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)దేశం మొత్తం తాను క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని కోరుకుంటుందని కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా అన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ కంచుకోట అమేథీ నుంచి పోటీచేస్తారని గత కొన్నిరోజులుగా ఊహాగానాలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.తాజాగా రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 'దేశం మొత్తం నుంచి ఒకటే అభిప్రాయం వినిపిస్తోంది. దేశ ప్రజలంతా తాను క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారు. ప్రజలు తనను వారి ప్రాంతాల్లో ఉండాలని ఆశిస్తున్నారు. నేను 1999లోనే అమెథి ప్రచారంలో పాల్గొన్నాను. ఇక్కడ ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా ఉన్న స్మృతి ఇరానీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమాత్రం నెరవేర్చలేదు. గడిచిన రెండు విడతల్లోను కాంగ్రెస్ పార్టీ ముందజలోనే కొనాసాగుతోందని పేర్కొన్నారు. 'దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. బీజేపీతో ప్రజలు తీవ్రంగా విసిగిపోయారు. బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ శ్రమను దేశ ప్రజలు చూస్తున్నారు. గాంధీ కుటుంబం వెంటే దేశ ప్రజల ఉన్నారు' అని రాబర్ట్ వాద్రా అన్నారు. ఆయన తనకు రాజకీయాల్లోకి రావాలని, ఎంపీగా పోటీ చేయాలన్న కోరికను ఉన్నట్లు ఇలా పరోక్షంగా వెల్లడిస్తున్నారని



పార్టీ శ్రేణులో తీవ్ర చర్చ జరుగుతోంది.అమెథిలో గత ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన స్మృతి ఇరానీ సమీప కాంగ్రెస్ అభ్యర్థి అయిన రాహుల్ గాంధీని ఓడించిన విషయం తెలిసిందే. మళ్లీ ఈసారి కూడా బీజేపీ అమెథి సెగ్మెంట్ నుంచి స్మృతి ఇరానీకి టికెట్ కేటాయించింది

## రెచ్చిపోయిన మిలిటెంట్లు.. సీఆర్పీఎఫ్ శిబిరంపై 2 గంటల పాటు కాల్పుల వర్షం

ఇంఫాల్: ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)జాతుల మధ్య వైరంతో గతేడాది అట్టుడుకిపోయిన ఈశాన్యం రాష్ట్రం మణిపుర్ లో మరోసారి హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. బిష్ణుపూర్ జిల్లాలో భద్రతా సిబ్బంది క్యాంప్‌పై మిలిటెంట్లు కాల్పులకు తెగబడ్డారు.ఈ ఘటనలో ఇద్దరు సీఆర్పీఎఫ్ ( సిబ్బంది అమరులయ్యారు.లోక్‌సభ ఎన్నికల రెండో విడతలో భాగంగా అవుటర్ మణిపుర్ స్థానానికి శుక్రవారం పోలింగ్ జరిగింది. నరన్‌సైనా ప్రాంతంలో ఓటింగ్ విధుల్లో పాల్గొన్న సీఆర్పీఎఫ్ సిబ్బంది నిన్న రాత్రి ఇక్కడి ఇండియా రిజర్వ్ బెటాలియన్ ) క్యాంప్ వద్ద బస చేశారు. అయితే, అర్ధరాత్రి దాటిన తర్వాత వీరిపై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. భద్రతా సిబ్బంది శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని కొండల ప్రాంతం నుంచి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అర్ధరాత్రి 12.30 గంటల తర్వాత మొదలైన కాల్పులు దాదాపు 2.30 గంటల వరకు సాగాయి. క్యాంప్‌పైకి మిలిటెంట్లు బాంబులు కూడా విసిరారు.వామపక్ష తీవ్రవాదం కట్టడికి ఏడాదికి రూ.1000 కోట్ల పైమాటే!అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ బలగాలు మిలిటెంట్లపై ఎదురుకాల్పులు జరపడంతో వారు పరారయ్యారు. ఈ ఘటనలో సీఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సర్కార్,



హెడ్ కానిస్టేబుల్ అరూప్ సైనీ మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ప్రస్తుతం అటవీప్రాంతంలో నక్కిన మిలిటెంట్ల కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## వైసీపీ మేనిఫెస్టో విడుదల



అమరావతి: ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)వైసీపీ మేనిఫెస్టోను తాజాగా సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు.2019లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని తెలిపారు సీఎం జగన్. ఇచ్చిన హామీలు అమలు చేసి.. ప్రజల్లోకి వెళ్లి మళ్లీ ఓట్లు అడుగుతున్నాం. కానీ గత ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలిపారు. ఈ 58 నెలల్లోనే ఈ మేనిఫెస్టోకి గౌరవం వచ్చిందని తెలిపారు. వారికి మాకు ఉన్న తేడాను ఒకసారి గమనించండి అని కోరారు.మేనిఫెస్టో అన్నది పవిత్ర గ్రంథం.. చెప్పిన మాటలు, వాగ్దానాలు మేనిఫెస్టోలో చెప్పినవి చేయకపోతే పేదల బ్రతుకులు చిన్నాభిన్నం అవుతాయి అనేది ఉదాహరణ అన్నారు. 2014లో నాకు బాగా గుర్తుకు ఉంది.. ఆనాడు కూడా చేయగలిగిందే మేము చెప్పాం. మోసపూరిత హామీలతో చంద్రబాబుతో పోటీ పడలేకపోయానని వెల్లడించారు. చరిత్రలో చరిత్ర హీనుడుగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పానని గుర్తు చేశారు. గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించండి అన్నారు.

## పింఛన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు




అమరావతి: ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)పింఛన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వానికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ అమలు దృష్ట్యా లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరింది.పింఛన్ సహా నగదు బదిలీ పథకాలకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను మార్చి 30న జారీ చేసినట్లు వెల్లడించింది. ఆ మార్గదర్శకాలను వాస్తవిక దృష్టితో ఆలోచించి అమలు చేయాలని సీఎస్ జవహర్‌రెడ్డికి తేల్చిచెప్పింది. పంపిణీకి శాశ్వత ఉద్యోగులను వినియోగించుకోవాలని స్పష్టం చేసింది. పింఛన్ల ఇంటింటి పంపిణీకి వాలంటీర్లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవాలని ఈసీ ఆదేశించింది.పింఛన్ల అందజేతలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై చాలా ఫిర్యాదులు వచ్చాయని ఈసీ పేర్కొంది. లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురైనట్లుగా తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా పంపిణీతో పాటు ఉద్యోగుల ద్వారా అందజేయవచ్చని గత మార్గదర్శకాల్లో చెప్పినట్లు వెల్లడించింది. లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా, ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎస్ జవహర్‌రెడ్డికి సూచించింది.

# కనిగిరిలో మాగుంట చాయ్ మీటింగ్..



ఒంగోలు ఏప్రిల్ 27 (తరణం బ్యూరో) కనిగిరి పట్టణంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా నాయకులు , అభిమానులు ఏర్పాటు చేసిన "చాయ్ మీటింగ్" కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి , కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఉగ్ర నరసింహా రెడ్డి. ఈ సందర్భంగా వీధుల్లోని చిరు వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్నివేళలా మీకు అందుబాటులో ఉంటూ మీకు అండగా ఉంటామని మీ సమస్యలు తీరుస్తామనిమాటిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలింగ్ బూత్ లో అన్ని వసతులు ఏర్పాట్లు

## సెక్టర్ అధికారిణి హైమావతి





నెల్లూరు ఏప్రిల్ 27(తరణం బ్యూరో )పోలింగ్ బూత్ ల్లో ఓటర్లకు అన్నీ వసతులు సమకూరుస్తున్నామని సెక్టార్ అధికారిణి హైమావతి తెలిపారు.సైదాపురం మండలంలోని జోగిపల్లి, ఊటుకూరు, రామసాగరం,పెరుమాళ్ళపాడు గ్రామాల్లో ఏర్పాటై ఉన్న పోలింగ్ బూత్ లను ఆమె పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు.సైదాపురం మండలంలోని జోగిపల్లి, ఊటుకూరు, రామసాగరం, పెరుమాళ్ళపాడు గ్రామాల్లో ఏర్పాటైఉన్న పోలింగ్ బూత్ లను శనివారం ఎన్నికల సెక్టార్ అధికారిణి హైమావతి పరిశీలించారు. పోలింగ్‌బూత్ ల్లో ఏర్పాట్లు చేసే విషయమై సెక్టార్ సర్వేయర్లతో కొలతలు వేశారు. ఎన్నికల రోజున ఓటర్లకుఅవసరమైన వసతులపై సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా సెక్టార్ అధికారిణి హైమావతిమాట్లాడుతూ...ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నామన్నారు.పోలింగ్ బూత్ ల్లో మంచినీటి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. వృద్ధులు ఓట్లేసేందుకుఅవసరమైన సైకిళ్ళను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సర్వేయర్‌రేష్మ, బీ.ఎల్.ఓలు చెంచురెడ్డి, మునిలక్ష్మి, యమున, తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు నియోజకవర్గం క్రిటికల్ గ్రామలను సందర్శించిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

## ప్రజలు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించు కోవాలని సూచన

## పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా



కడప ఏప్రిల్ 27(తరణం క్రైమ్ రిపోర్టర్)ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా ఎస్పీ మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ గ్రామంగా గుర్తించిన ఖాజీపేట మండలంలోని దుంపలగట్టు ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపు లు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మైదుకూరు డి.ఎస్పీ టి.వెంకటేశులు,ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ బి.రాజప్రభాకర్, మైదుకూరు రూరల్ సి.ఐ శ్రీనాథ్ రెడ్డి, ఖాజీపేట సి.ఐ రామాంజి, తదితరులు ఉన్నారు.

# ఐదేళ్ళ గా జాబ్ క్యాలండర్ లేక యువతరం పై దాడి కి నిరసన.

## స్టికర్ సీఎం కు ఓటు తో బుద్ధి చెప్పాలని తెలుగు యువత పిలుపు.



మదనపల్లి ఏప్రిల్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :గడిచిన ఐదేళ్ళ గా జాబ్ క్యాలండర్ లేక యువతరం పై జరిగిన దాడి కి తెలుగు యువత నిరసన తెలిపింది. శనివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశం లో మదనపల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ, ప్రణయ్, గగన్, జశ్వంత్, లలిత్, శివ, ముంబై దుర్గా మరియు తెలుగుయువత సభ్యులు స్టిక్కర్లు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ త్వరలో జరిగే శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో స్టికర్ సీఎం కు ఓటు తో బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.ఒక్క అవకాశం ఇచ్చి నందుకు ఐదేళు యువత తో ఆడు కున్నందుకు తగిలిన గాయాలన్నారు. కనీసం ఒక డీఎస్సీ లేదు, జాబ్ క్యాలెండర్ రాలేదు, వేలాదిగా నిరుద్యోగులు, విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మే 13న జరిగే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వైకాపా కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నుదిటిపై తగిలిన చిన్న గయానికి స్టికర్ సీఎం ఎన్నికలు ముగిసేదాకా నుదిటి పై బ్యాండేజ్ తీయకుండా ఓటర్లని ఏమార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. యువత ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంటే జగన్ డ్రామాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలు పట్టించుకోరని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ తోనే ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు....!

## ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి



కడపఏప్రిల్ 27 (తరణం విలేకరి) తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి, మరియు ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎన్డీఏ కూటమి కడపఅసెంబ్లీ అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి పేర్కొన్నారు. శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం 25 డివిజన్ అకులవీధి లో ఇన్చార్జి ఎన్. చంద్రముని ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి కరపత్రాలు పంపిణీ చేసి వాటిని గురించి వివరించారు. టిడిపిని గెలిపిస్తే ప్రజలకు రావలసిన పథకాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ఆమె ప్రజలకు వివరిస్తూ వచ్చారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు మూడు ఉచిత సిలిండర్లు, నెలకు రూ.1500 రూపాయలు, విద్యార్థులకు ఏడాదికి రూ 15000లు, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాతకు రూ.20వేలు సాయం అందిస్తామని చెప్పారు. త్రాగునీటి పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, మంచినీటి కుళాయి కనెక్షన్, యువగళం నిధి కింద 20 లక్షల ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు, పూర్ను రిచ్చథకాలు ద్వారా పేదల ఆదాయం రెట్టింపు మార్గం గురించి ప్రజలకు వివరించారు. బీసీల పురోగతికి ప్రత్యేకచట్టం ఏర్పాటు చేస్తారని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇది అమలు అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హరిప్రసాద్, నగర టిడిపి అధ్యక్షుడు శివకొండ రెడ్డి, నగర టిడిపి మహిళా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి పార్వతి, 25వ డివిజన్ ఇంచార్జ్ చంద్రముని, దినేష్ అమీర్ భాష ప్రకాష్ అబ్బిశెట్టి శీను రఘురాం శ్రీధర్రాజు ధరణి సాయి అనూష్ వేముల రవితేజ, బిజెపి నాయకులు బివి చలపతి, అన్నమాచార్య మండల ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాస్, బిజెపి డిస్ట్రిక్ట్ సెక్రటరీ జెపి లక్ష్మణరావు, అడ్వకేట్ శ్రీనివాసులు, బిజెవ మహిళా మోర్చా నాయకులు లక్ష్మి, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ అభ్యర్థి వై బాలనాగిరెడ్డి ప్రచార భేరి

## -మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి పర్యటన



కర్నూల్ ఏప్రిల్ 27 ( తరణం బ్యూరో ) కోసిగి మండలం వందగల్లు గ్రామం నుంచి మంత్రాలయం వైఎస్సార్సీపీ అభ్యర్థి వై బాలనాగిరెడ్డి, శనివారం ఉదయం ప్రచార భేరి మోగించారు.ప్రచారంలో బాగంగా అభ్యర్థి వై బాలనాగి రెడ్డి వందగల్లు,నేలకోసిగి, గౌడగల్లు,జుమ్మలదిన్నె,కోల్మాన్ పేట, దుద్ది,ముగలదొడ్డి,చిర్తనకల్లు, సాతనూరు కోట్టాల గ్రామాల యందు పర్యటిస్తారు.ముందుగా శ్రీ అంజినేయ స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం పెద్ద ఎత్తున హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,సియం జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ సియంగా జగనన్న రావాలని,మంత్రాలయం నియోజకవర్గం లో బిసిలకు పెద్ద పీట వేసింది మా ప్రభుత్వమని, బిసిలందరూ మా వెంటే ఉన్నారని,ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ గెలిసేది మన ప్రజల ప్రభుత్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు .

# శ్రీ వీరాంజనేయ స్వామివారి ని దర్శించుకున్న దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్

## -ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి





చక్రాయిపేట ఏప్రిల్ 27 (తరణం విలేకరి) శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ , అడిషనల్ కమిషనర్ రామచంద్ర మోహన్ , జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న అధికారులకు ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి, ఆలయ చరిత్రను వివరించి, వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. అనంతరం పునః నిర్మాణములోవున్న ఆలయాన్ని సందర్శించిన కమీషనర్ జరుగుతున్న పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డి సి గురుప్రసాద్ , ఈ ఈ గంగయ్య , స్థపతి పరమేశ్వరప్ప పాల్గొన్నారు.

# పీలేరు నియోజకవర్గం లో టిడిపి కి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక ప్రచార రథానికి నిప్పు.

## మండిపడ్డ అర్జె వెంకటేష్.

మదనపల్లి ఏప్రిల్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పీలేరు నియోజకవర్గం లో టిడిపి ప్రచారానికి వస్తున్న ప్రజాదరణ ను చూసి ఓర్వలేక పార్టీ ప్రచార రథానికి నిప్పు పెట్టారని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్ మండి పడ్డారు. శనివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రత్యర్ధి ని నేరుగా వచ్చి ఎదుర్కొనలేక దొంగచాటుగా దుశ్చర్యలకు పాల్పడటం వైసీపీ మూకలకు రివాజుగా మారిందని నిప్పులు చెరిగారు. రెండు రోజులుగా కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి తనూజా రెడ్డి వాల్మీకిపురంలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ అల్లరి మూకలు టీడీపీ ప్రచార రథాన్ని నిప్పు పెట్టడాన్ని ఖండించారు. ముఖాలకు మాస్క్ లు ధరించిన కొందరు వ్యక్తులు నిప్పంటించడం తో ఘటనచోటు చేసుకోవడం శోచనీయం అన్నారు. నియోజకవర్గం లో చరిత్ర కలిగిన నల్లారి కుటుంబం ఎంతో సౌమ్యులన్నారు. వాల్మీకిపురం మండలంలోని విఠలం ప్రధాన రహదారిలో జరిగిన ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. ఎమ్మెల్లే చింతల కనుసన్నల్లో ఘటన జరిగిందని ఆరోపించారు. ప్రచారరథానికి నిప్పు పెట్టి నంత మాత్రాన ఇక్కడ భయపడే వారు లేరన్నారు. జరిగిన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి బాద్యులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. పేదవాడు బాడుగకు వాహనం వుంచితే



దానికి నిప్పు పెట్టడం ఏమిటిని ప్రశ్నించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి మైనార్టీ నాయకులు అన్వర్ బాష, సాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభాకర్, బెస్త సాధికార సమితి జిల్లా అధ్యక్షులు ముంబాయి దుర్గా, శివకృష్ణ, రామన్న, మహేష్ రెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

# టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే బలిజ ల కు పెద్దపీట

### -టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి
### -బలిజ కులస్తుల ఓట్లు గంపగుత్తగా టీడీపీకి వేస్తాం
### -టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళీ కృష్ణా





కడప ఏప్రిల్ 27 (తరణం బ్యూరో) మే నెలలో జరుగనున్న ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే బలిజ సోదరుల అభివృద్ధి కోసం తాను ఏమి చేయగలనో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి శనివారం నాడు కడప నగరంలోని హరి టవర్స్ లో జరిగిన బలిజ కులస్తుల సమావేశంలో ప్రమాణం చేసి తన నిజాయితీని నిరూపించారు. , ఇదే పని మీరు చేయగలరా? అని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కడప మేయర్ సురేష్ బాబు, కడప ఎంపీ అవినాష్ రెడ్డిలకు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళీ కృష్ణా సవాల్ విసిరారు.. చెన్నంశెట్టి మురళీ తన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ పార్టీ బలిజ సోదరులకు టికెట్లు ఇవ్వకుండా చిన్నచూపు చూసిందని, అలాగే నామినేటెడ్ పదవుల భర్తీలోను బలిజలకు మొండి చేయి చూపిందని, బలిజ భవన్ నిర్మాణంలోను నిర్లక్ష్యం చూపిందని, బలిజ కులస్తుల ఓట్లు అధికంగా వుంటే బలిజ అభ్యర్థి విజయం సాధిస్తారన్న అక్కసుతో ఒక డివిజన్ ను మూడు ముక్కలు చేసిందాన్నారు.. అందుకే కులంలో పట్టున్న తనలాంటి నాయకులు వైసీపీని వీడి టీడీపీలోకి వచ్చామన్నారు.. బలిజ కులస్తుల ఓట్లు గంపగుత్తగా టీడీపీకి వేస్తామని తాము హరి టవర్స్ లో ప్రమాణం చేసి వాసు కి హామీ ఇచ్చామని దాన్ని నూరు శాతం నిలబెట్టు కుంటామని చెన్నంశెట్టి మురళీ కృష్ణా స్పష్టం చేశారు.

# జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి

## గూడూరు అభ్యర్థి తనయుడు రేవంత్ చక్రవర్తి

నెల్లూరు ఏప్రిల్ 27(తరణం బ్యూరో )వైకాపాకు ఎలాంటి స్టార్ ప్రచారాలు అవసరం లేదని, జగన్మోహన్ రెడ్డి ప్రజల మనిషి అని ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని 22వ వార్డులో వైకాపా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని 32వ వార్డులో వైకాపా అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళిదర్ కుమారుడు రేవంత్ చక్రవర్తికి స్థానిక నాయకులు,కార్యకర్తలు మన స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని కోరుతూ ప్రజలకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కడు తమ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని ఆదరిస్తున్నారని తెలిపారు. వైకాపాకు సినీ స్టార్ల ప్రచారం అవసరం లేదని ఎన్ని కూటములు వచ్చినా జగన్మోహన్ రెడ్డి ని ఏమీ చేయలేరన్నారు. ప్రజలందరూ జగన్ మోహన్ రెడ్డిని తమ బిడ్డగా బావిస్తున్నారని. ఆయన ఆశీస్సులతో వస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థిమేరీగా మురళి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని



ఆయన వివరించారు. ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో పార్టీ సీ ఈ సీ సభ్యులు ఎల్లసరి గోపాల్ రెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు, నాయకులు నాశిన నాగులు, సుబాన్, అజీజ్ ఖాన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కోళ్లబైలు -2 లో వైకాపా నుంచి టీడీపీలో చేరిన నాయకులు ప్రజలు.

## కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష.

మదనపల్లి ఏప్రిల్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం కోళ్ల బైలు-2 గ్రామ పంచాయతీ వెంకటేశ్వర పురం నందు మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఆధ్వర్యంలో వంద కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. స్థానిక యువ నాయకులు ఆర్. శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన, రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం సమక్షంలో కోళ్లబైలు -2 ఉప సర్పంచ్ శ్రీనాథ్, వార్డ్ మెంబర్లు ఈశ్వరయ్య, సుధాకర్, సోమశేఖర్ లను ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వా నించడం జరిగింది. అలాగే హరీష్, డిఎస్ యం శివ, అమర, శంకర, సాంబ, రామకృష్ణ, మోహన, జయరాం, మంగేనాయక్, శివ, చిన్న రెడ్డి, అనురాధ, లక్ష్మీదేవి, జనార్దన్, చిన్న, సుకన్య, అశ్విని, ప్రసన్న, ప్రసాద్, కుమారి తదితర వైసీపీ ముఖ్య కార్యకర్తలు టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందన్నారు. టిడిపి పై విశ్వాసంతో పార్టీ లోకి వచ్చిన వారందరికి అన్ని వేళల అండగా ఉండడం తో పాటు ఏలాంటి సమస్యలు వచ్చినా ముందు ఉంటామని పేర్కొన్నారు. పార్టీ అధికారం లోకి రాగానే అభివృద్ధి కి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ తమ పై నమ్మకం తో అధికార వైకాపా నుండి టిడిపి లోకి రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వారికి టిడిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మే నెలలో జరిగే ఎన్నికల్లో





ఉమ్మడి పార్టీ ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ను సైకిల్ గుర్తు పైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని పువ్వు గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించడానికి పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య, బ్యాంకు రమణ,స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీలోకి చేరిన కనకవీడు గ్రామ టీడీపీ నాయకులు



కుర్నాల్ ఏప్రిల్ 27 ( తరణం బ్యూరో ) నందవరం మండల పరిధిలోని కంకివీడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక,బుట్టా శివ నీలకంఠ సమక్షంలో వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి,నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి ఆధ్వర్యంలో కనకవీడు గ్రామానికి చెందిన పెద్ద ఈరన్న, సారాయి పెద్ద ఈరన్న,సారాయి చిన్న ఈరన్న,జగన్నాథ్, మల్లికార్జున,వడ్డే ఈరన్న,వడ్డే వీరేశ్,వడ్డేశేఖర్,వడ్డే రంగన్న,మాల లక్ష్మన్న,మాల నాగరాజు,బుడ్డ తిమ్మప్ప,బోయ రఘు మరియు సుమారు 300 మంది వైసిప పార్టీలో చేరారు . బుట్టా రేణుక,బుట్టా శివ నీలకంఠ వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కనకవీడు వైసీపీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం వికటించి బాలింత మృతి..

## వైద్యులు నిర్లక్ష్యం వల్ల బాలింత మృతి..



నెల్లూరు ఏప్రిల్ 27(తరణం బ్యూరో )ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో అమానుష ఘటన చోటుచేసుకుంది. వైద్యం వికటించడంతో ఓ బాలింత మృత్యువాత పడింది. రేవూరు గ్రామానికి చెందిన భవాని అనే గర్భిణి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. డెలివరీ అవడంతో వైద్యులు ఆమెకు ఇంజక్షన్ చేశారు. అప్పటివరకు బాగా ఉన్న భవాని ఇంజక్షన్ వేసిన వెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ,బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకొని వైద్యం వికటించడం వల్లనే భవాని చనిపోయిందంటూ వైద్య సిబ్బందిని నిలదీశారు. వైద్యుల నిర్లక్ష్యమే దీనికి కారణమంటూ ఆందోళనలకు దిగారు. దీంతో కొద్దిసేపు ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# రాష్ట్ర అభివృద్ధి కోసం మీ ఓటు కూటమి అభ్యర్థులను గెలిపించండి



(అనకాపల్లి.ఏప్రియల్27, తరణం ప్రతినిధి)వైసిపి అరాచక పాలన రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ప్రజలపై పన్నులు వేసిన జగన్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని మీ అమూల్యమైన ఓట్లు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్నారని,బిజెపి తరపున పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని మీ అమూల్యమైన ఓటు ముద్రలు గ్లాసు కమలం గుర్తుపై వేసి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధిద్దామని ఈరోజు ఇంటింటాకు ప్రచార కార్యక్రమం తో పాటు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చదరం నూకయ్య వీధి కొణతాల జగ్గప్పల స్వామి వీధిలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మల్ల గణేష్ మల్ల రామకృష్ణ పిలా రమణారావు మల్ల మోహన్ దాడి వీర వెంకట అప్పారావు మల్ల జగదీష్ కొణతాల త్రినాధ్ దాడి వాసు మద్దాల శ్రీనివాసరావు ఆళ్ల గోవిందా బోద్దెడ రాజు మద్దాల వరహా పెతకంశెట్టి కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి లో చేరిన నిమ్మనపల్లి యువత.

## పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్.



మదనపల్లి ఏప్రిల్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం కేంద్రం నందు ఎన్నికల ప్రచారం లో భాగంగా మదనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ సమక్షంలో సుమారు 40 మంది యువకులు, వైయస్సార్సిపి లో చేరారు. శనివారం పార్టీ లో చేరిన జాఫర్,రాంమూర్తి, చౌకిళ్ల వారిపల్లి రెడ్డిప్రసాద్ , దేవా, సోము, పెద్దమాదిగ పల్లి శోభన్, హేమంత్, నారాయణ స్వామి, పిల్ల వెంకటరమణ, మంజునాథ్, నరసింహులు, బాబు, రామయ్య, సురేంద్ర, నరేష్, శ్రీనివాసులు, అశోక్, వెంకోజీగారిపల్లి మల్లిఖార్జున్ రెడ్డి, నిమ్మనపల్లి హమీద్, నిమ్మనపల్లి హాజ్జద్ నిమ్మనపల్లి హౌసన్ లు వున్నారు. ఈ సందర్భంగా వారందరిని ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ కండువాలు కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. అలాగే యువత కు అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం లో యువత భవిష్యత్తు కు అన్ని విధాలుగా అండగా ఉంటూ రాణించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. కావున త్వరలో జరిగే ఎన్నికలలో యువత వైసిపి విజయానికి క్రియాశీలక పాత్ర పోషించాలని ఇందులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ అనే తనకు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# గంగాభవాని ఆలయంలో వైభవంగా మహాపూర్ణాహుతి



సిద్ధవటం ఏప్రిల్ 27(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మాధవరం 1 గ్రామపంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి 32 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఆలయంలో మహాపూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా జరిగింది.ఉదయం గణపతి హోమం,రుద్రస్వాహాకారహోమం,లక్ష్మీసహస్రనామ హోమము,వాస్తు, సర్వతోభద్రమండల హోమములు,శ్రీసూక్త, సరస్వతీ అష్టోత్తర శతనామహోమందేవి సూక్త హోమము,శాంతి హోమము,దిగ్బలి, కూష్మాండ బలి ప్రధానము.ఉదయం 8 గంటల నుండి 9 గంటల లోపు "మహాపూర్ణాహుతి" - కుంభాజల ప్రోక్షణం, మంగళ హారతి, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు రామకృష్ణ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నెల్లూరు సిటీలో వైసీపీకి షాక్‌ల మీద షాకులు..

## తెలుగుదేశంపార్టీలోకి భారీగా వలసలు

## నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ



నెల్లూరు ఏప్రిల్ 27(తరణం బ్యూరో )నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. వైసీపీ సిటీలో కోలుకోలేనివిధంగా టీడీపీలోకి వలసల ప్రభంజనం కొనసాగుతూనే ఉంది. టీడీపీపై నమ్మకం.., నారాయణ అంటే భరోసాతో అత్యధికంగా తెలుగుదేశంపార్టీలో చేరేందుకు ముందుకొస్తున్నారు. ఈ క్రమంలో నెల్లూరు గోమతినగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి,సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో జోరుగా చేరికలు జరిగాయి. సిటీ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు టీడీపీలో చేరేందుకు గోమతినగర్ క్యాంప్ కార్యాలయం వద్ద బారులు తీరారు. టీడీపీలో చేరిన వారందరిని నారాయణ, అబ్దుల్ అజీజ్ పేరుపేరున పలకరిస్తూ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిస్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కాగా ఎన్నికలు సమీపించేసమయానికి ఇలాగే వలసలు కొనసాగితే నెల్లూరు నగర నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ కావడం ఖాయమని పలువురు విశ్లేషకులు అంటున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. యువత భవిష్యత్ బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సి ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి నూతనంగా కంపెనీలు రావడంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అదేవిధంగా విజన్‌తో ఆలోచించే చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఆ నమ్మకంతో నేడు టీడీపీలో చేరుందుకు అందరు ఆశక్తి చూపుతున్నారన్నారు. ప్రజలందరి ఆశీర్వదంతో ఖచ్చితంగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, సుపరిపాలన అంటే ఏమిటో ప్రజలకు చేసి చూపిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. నెల్లూరును అన్నీ విధాలా అభివృద్ధి చేస్తామని మాటిచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితే మెరుగైన పాలన.

## గూడూరు అభ్యర్థి మేరిగా మురళిధర్





నెల్లూరు ఏప్రిల్ 27(తరణం బ్యూరో )వైకాపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరు మండలంలోని పాలిచర్ల, రాజుపాళెం, గొల్లపల్లి, కందలి, కొండకుంట, తుంగపాలెం, నాయుడుపాలెం, కుందకూరు గ్రామాల్లో ఆయన నాయకులతో కలిసి పర్యటించారు. ప్రచార రథంపై మేరిగ మురళీధర్ ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.ఈ ఎన్నికల ప్రచారంలో పార్టీ నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి, గూడూరు రూరల్ మండల అధ్యక్షుడు మల్లు విజయకుమార్ రెడ్డి, ఎంపిపి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి షాజహాన్ బాషాతోనే సాధ్యం.

## ఉమ్మడి పార్టీల నాయకుల ముమ్మర ప్రచారం.



మదనపల్లె ఏప్రిల్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపుతోనే మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని టిడిపి,జనసేన,బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిల గెలుపు కోసం చిప్పిలిలో శనివారం యువ నాయకుడు బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు బండి ఆనంద్, టిడిపి సీనియర్ నాయకులు చెంగ్రాయుడు, చంద్రప్ప, వర ప్రసాద్, వెంకట్రమణ, కిరణ్, నయాజ్, శేఖర్, బీదం శివ కుమార్, బండి అమర, గంగులు, జీవీ నాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసం మూడు పార్టీలు ఏకమయ్యాయన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి జరుగ లేదన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంజ వేయాలంటే చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా ఎంతో అభివృద్ధి చేశారని, మళ్లీ నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయ నించాలంటే ఆయనను గెలిపించాలన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అనుభవం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేసి విజ్ఞప్తి చేశారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

## సుగవాసి జానకిరామ్



సిద్ధవటం ఏప్రిల్ 27(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాజంపేట కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం సోదరుడు జానకిరామ్ అన్నారు. శనివారం కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పెద్దపల్లి పంచాయతీలోని భాకరాపేట, మలినేని పట్నం, గాంధీ నగర్, బెటాలియన్‌లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.టిడిపి,జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు జగదీష్ కుమార్ రెడ్డి, జనసేన నేత అతికారి కృష్ణ,సంజీవరెడ్డి, తుర్ర ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, జవహర్ భాష,దశరథ రామనాయుడు డాక్టర్ వీరభద్రుడు, రాజా నాయుడు, అయ్యప్ప నాయుడు,చలమయ్య యాదవ్, చెంచయ్యనాయుడు బాల్ రెడ్డి,పుత్తరామచంద్రయ్య,గాలి సుబ్బయ్య కాడే శ్రీనివాసులు నాయుడు బొడ్డే రమణ, బొడ్డే లక్ష్మి నారాయణ, అవ్వారు రవిశంకర్,తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలు బ్రతుకులు బాగుపడేది కూటమి అభ్యర్థులు గెలుపు తోనే..గ్రామీణ ఉపాధి కూలీలతో సి ఎం రమేష్ మాట మంతి

## ..మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాసి జ్యోతి



(ఎస్ రాయవరం.ఏప్రియల్ 27, తరణం ప్రతినిధి)పాయకరావుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగలపూడి అనిత,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ(బీజేపీ) నుండి కూటమి అభ్యర్థి గా సి ఎం రమేష్ గెలుపు కోసం ప్రచారంలో దూసుకుపోతున్నారు,ఎన్నికలు ప్రచారంలో భాగంగా శనివారం రాయవరం మండలం ఎస్ రాయవరం గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాసి జ్యోతి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి ఎంపీ అభ్యర్థి సి ఎం రమేష్ పాల్గొన్నారు,ఈ సందర్బంగా శ్రీగ్రామీణ ఉపాధి కూలీలతో సి ఎం రమేష్ మాట్లాడుతూ నిరుపేదలు బ్రతుకులు బాగుపడేది కూటమి అభ్యర్థులు గెలుపు తోనే అని రాష్ట్రం లోను,కేంద్రం లోను ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడాలని అందుకు మీరు రెండు ఓట్లు కూటమి కే వేయాలని అభ్యర్థించారు,అయన వెంట స్థానిక నాయకులు గడ్డం బుజ్జి,సురే బద్ర మోహన్,రవిరాజు సీఎం చరణ్,బుల్లి సంటి రాజు, రాజు,అమలకంటి అబద్ధం కందుల వెంకటేశ్వరరావు, దుబాసి జ్యోతి రమేష్,బొత్తులు వాసు, తుంపాల నాగేశ్వరరావు,పులి సత్తిబాబు,బిజెపి,జనసేన టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

28.04_Thur-Tharanam 1-8.qxd 4/27/2024 8:22 PM Page 5



# ఆస్తి పన్ను మదింపు వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని గుర్తించి, చర్యలు తీసుకోవాలి

## సిపిఎం నేత చల్లా శోభన్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి సర్కిల్ లో ప్రతి యేటా ఆర్థిక సంవత్సర ముగింపును పురస్కరించుకొని నగర పరిధిలో జిహెచ్ఎంసి పాలకమండలి ఆస్తి పన్ను మదింపు కార్యక్రమాన్ని అమలు చేయడం పొరపాటియే. అయితే ఈ విషయంలో శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో అధికారులు చేతివాటం ప్రదర్శించి ఆస్తి పన్ను మదింపు వ్యవహారంలో భారీ అక్రమాలకు తెర తీయడం జరిగిందని, తక్షణమే దాని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉన్నతాధికారులకు ఎంతైనా ఉందని శేరిలింగంపల్లి జోనల్ సిపిఎం కార్యదర్శి చల్లా శోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ కు ఓ మెమోరాండం సమర్పించారు. అనంతరం సిపిఎం జోనల్ కమిటీ మెంబర్ కొంగరి కృష్ణతో కలిసి మాట్లాడుతూ..ఆస్తి పన్ను మదింపు వ్యవహారం గ్రేటర్ హైదరాబాద్ పాలకమండలికి ప్రధాన ఆర్థిక మూలమని, అలాంటి ఆయువు పట్టు మీదనే జోనల్ అధికారులు దెబ్బ కొట్టడం ద్వారా జిహెచ్ఎంసి పుట్టిముంచడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి డైమండ్ హిల్స్ ప్రధాన రహదారి పైనున్న ఓం మార్బుల్స్, లార్డ్స్ ఫర్నిచర్స్, కార్ లాంజ్, హ్యుందాయ్ షోరూం, ఉడిపి హెరిటల్, అల్ సభ హెరిటల్, ఇతర వాణిజ్య సంస్థల ఆస్తి పన్ను మధింపు వ్యవహారంలో దారుణమైన అక్రమాలు జరిగాయని, లార్డ్స్ ఫర్నిచర్ షాపు ఏరియాలో ఒక చదరపు అడుగుకు ఆరు వేల రూపాయల పన్ను అమలులో ఉండగా కేవలం ఐదు వందల రూపాయలకే పన్ను మదింపును చేపట్టి జిహెచ్ఎంసి అధికారులదని శోభన్ తదితరులు వాణిజ్య సముదాయంలో నిర్మితమైన కట్టడాలకుప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టిన ఘన చరిత్ర టౌన్ ప్లానింగ్ విభాగం దుయ్యబట్టారు.



మరోవైపు డైమండ్ హిల్స్ షాపులన్నీ అక్రమమైతే, వాటికి కనీస ఆస్తి పన్ను మదింపు కూడా అధికారులు చేపట్టకపోవడం జిహెచ్ఎంసి అధికారుల అవినీతికి పరాకాష్టగా శోభన్ అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు దీనిపై స్పందించి నిజాయితీగా విచారణ కొనసాగిస్తే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం ఏ విధంగా అధికారుల జేబుల్లోకి వెళ్లిపోయిందో స్పష్టంగా అవగతం అవుతుందని వారు ధీమాను వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు చేపట్టని తరుణంలో తామే జాతీయ రహదారిపై ప్రజా పోరాటాన్ని కొనసాగించి అవినీతి అధికారుల భరతం పట్టేవరకు విశ్రమించబోమని చల్లా శోభన్, కొంగరి కృష్ణ హెచ్చరించారు.

# ఓటుపై ట్రాజెండర్స్ కి అవగాహన



నిర్మల్ ఏప్రిల్ 27(తరణం బ్యూరో )ట్రాంజెండర్స్ కి ఓటు హక్కు దాని వినియోగం పై అవగాహన కార్యక్రమం జరిగింది మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధుల ట్రాంజెండర్స్ సంక్షేమ శాఖ స్వేప్ నోడల్ ఆఫీసరు డి ఆర్ డీ ఏ ఆధ్వర్యంలో స్థానిక డి డబ్ల్యు ఓ ఆఫీస్ లో ట్రాంజెండర్స్ కి ఓటు హక్కు ఓటు వినియోగం పైన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి ఆర్ డీ వో విజయలక్ష్మి జిల్లా సంక్షేమ అధికారి ఎ నాగమణి ఇతర సిబ్బంది పాల్గొని ట్రాంజెండర్స్ వచ్చే పార్లమెంటరీ ఇతర ఎలక్షన్స్ లో తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలి అందుకుగాను ఓటు హక్కు లేని వారు ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలని తెలపడం జరిగింది, అలాగే వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోన్నారు ఈ కార్యక్రమంలో మనీషా ఆధ్వర్యం లో ఇతర ట్రాన్స్ జెండర్స్ జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమము లో పాల్గొన్నారు

# చేవెళ్ల మేనిఫెస్టోను విడుదల చేసిన..కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (తరణం ప్రతినిధి):చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన చేవెళ్ల ప్రాంతానికి ప్రత్యేకంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించి విడుదల చేశారు. తనను గెలిపించడం ద్వారా నియోజకవర్గ ప్రజలకు రాబోయే ఐదేళ్లలో చేయనున్న పనులను సంకల్ప పత్రం పేరిట ప్రజల ముందుకు తీసుకొచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లోని బిజెపి కార్యాలయంలో ఆయన ఈ సంకల్ప పత్రాన్ని మీడియాకు వివరించారు. చేవెళ్లను దేశంలో అత్యుత్తమ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం ఈ సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు. అత్యంత వైవిధ్యత కలిగిన చేవెళ్ల నియోజకవర్గంలో 29 లక్షల మంది విభిన్న కులాలు, మతాలు, భాషా బేధాలు కలిగిన వారు ఉన్నారని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు అనుగుణంగా తన సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎంపీగా ఈ ప్రాంతానికి విద్య, వైద్యంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. కేంద్ర నిధులతో విద్య, వైద్యం కల్పించడంతో పాటు ప్రైవేట్ స్కూలు, ఆసుపత్రిలో విషయంలో నియంత్రణ చర్యలు చేపడతానన్నారు. గోవా తరహాలో కమ్యూనిటీ స్కూల్స్ తీసుకొచ్చి అధిక ఫీజుల భారం లేకుండా చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. చేవెళ్ల ప్రాంత యువతను వేధిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేస్తానన్నారు. భారీ పెట్టుబడులు తీసుకు రావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో శిక్షణను ఇప్పించి ఆర్థికంగా బలోపేతం చేస్తానన్నారు. తమ గ్రామంలోనే ఉంటూ ఉపాధి పొందే అవకాశాన్ని ఇక్కడ యువకులకు అందిస్తానన్నారు. తాండూరు కందిపప్పుకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ తీసుకురావడంలో తానే ముఖ్య పాత్ర పోషించానని ఆయన చెప్పారు. స్థానికంగా పండే పంటలకు అధిక ధరలు దక్కేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన సంకల్ప పత్రంలో పేర్కొన్నారు. చేవెళ్లను నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిల్లెట్స్ హబ్ గా తీర్చి దిద్దుతానని ఆయన చెప్పారు. కేంద్ర నిధులతో పాలమూరు రంగారెడ్డిచేవెళ్ల ప్రాంతానికి సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ నిధులతో కృష్ణాజిల్లాలను జూరాల నుండి నేరుగా 60 ఏండ్ల పాలనలో సాధ్యం కానీ పది ఏండ్ల నరేంద్ర మోడీ పాలనలో సాధ్యం అయినది అని అన్నారు. కృష్ణ జలాలను నేరుగా తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు మళ్లించేందుకు కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రాణహిత చేవెళ్ల పథకం రద్దు చేయడం ద్వారా వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మన ప్రాంతానికి ఎలాంటి లాభం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్లకు రక్షణ బీజేపీతోనే బిజెపి మరోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి అన్న ప్రతిపక్షాల విమర్శలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిప్పి కొట్టారు. అంబేద్కర్ చెప్పిన మార్గంలోనే ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధిని ముందుకు తీసుకు పోతున్నారని ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం కేవలం మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే ఎత్తివేస్తుందని, వాటి ద్వారా ఓబిసి, ఎస్సీ, ఎస్టి వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరిస్తుందని ఆయన చెప్పారు. సంకల్ప పత్రం విడుదల కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అంజన్ కుమార్ గౌడ్, స్పోక్ పర్సన్స్ సునీత రెడ్డి, వీరేందర్ గౌడ్, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజర్ల ప్రకాష్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, చేవెళ్ల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాజవర్ధన్ రెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, బీజేపి మండల అధ్యక్షులు మధుసూదన్ పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు మద్యం నగదు పట్టివేత : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల





ఖానాపూర్ ఏప్రిల్ 27(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లాఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఒకేసారి సాయత్రం 5 నుండి 7 గంటల వరకు నాఖాబంది చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించటం జరిగింది జిల్లాలో ఉన్న ఎస్పీ స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు అందరూ పాల్గొని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా మొత్తం పోలీసు సిబ్బందిని రెండు విభాగాలుగా చేసి బై%శీ%సా డివిజన్ సబ్ లో ఏ.ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ పి ఎస్ నిర్మల్ సబ్ డివిజన్ నీ డి.ఎస్.పి గంగా రెడ్డి జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో సిబ్బంది తనిఖీలను పర్యవేక్షించారు.ఇట్టి తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా భారీగా నగదు, మద్యం ఇతరత్రా పట్టుకోవటం జరిగిందని అన్నారు అయితే పార్లమెంట్ ఎన్నికల దృశ్యం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నగదు మద్యం ఇతరత్రా సరాపర నిషేధమని ఎస్పీ జానకి షర్మిల వివరించారు

# జామా మజీద్ ప్రొసీడింగ్ పై తప్పుడు ప్రచారం

## ఖానాపూర్ మజీద్ కమిటీ వివరణ

ఖానాపూర్ ఏప్రిల్ 27(తరణం బ్యూరో ) ఖానాపూర్ జామా మజీద్ కమిటీపై తప్పుడు ప్రకటన చేస్తున్నారని కమిటీ సభ్యులు ఆరోపించారు తెలంగాణ ఉన్నత న్యాయస్థాన

ఉత్తర్వులను సరి చూసుకోకుండా ఆయా పత్రికలలో ప్రచురమైన ఖానాపూర్ జామ మజీద్ కమిటీకి సంబంధించిన వార్తను తీవ్రంగా ఖండిస్తూ కమిటీ సభ్యులు శనివారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 6వ తేదీన తెలంగాణ వక్ఫ్ బోర్డ్ ఖానాపూర్ జామా మస్జిద్ నూతన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే, వక్ఫ్ బోర్డు ఉత్తర్వులను ఛాలెంజ్ చేస్తూ ఖానాపూర్ పట్టణానికి చెందిన షేక్ అహ్మద్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన అనంతరం ఉన్నత న్యాయ స్థానము రెస్పాండెంట్ నెంబర్ 2 అయినా వక్ఫ్ బోర్డ్ సీఈఓ కు ఆదేశాలు జారీ చేస్తూ కేవలం రెస్పాండెంట్ నెంబర్ 3 అయిన జామ మజీద్ అధ్యక్షుడిని తాత్కాలికంగా సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్టు రెస్పాండెంట్ నెంబర్ 3 కౌన్సిల్ సభ్యులు తెలిపారఅని కమిటీ సభ్యులు అన్నారు. ఇప్పటివరకు రెస్పాండెంట్ నెంబర్ 2 అయిన వక్ఫ బోర్డ్ సీఈఓ నుంచి ఎలాంటి ఆదేశాలు జామ మస్జిద్



కమిటీకి రాలేదని అన్నారు ఈ నూతన కమిటీ వక్ఫ బోర్డు ఉత్తర్వులు వచ్చేవరకు యధావిధిగా కొనసాగుతుందని కమిటీ సభ్యులు వివరించారు సరైన ఆధారాలు లేకుండా ప్రకటన ఇవ్వడం పట్ల కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది.

# పార్లమెంటు , అసెంబ్లీ ఎన్నికలలో అర్హులందరూ తప్పనిసరిగా ఓటు వేయాలి

## -కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి .ఏ.ఎస్ దినేష్ కుమార్

ఒంగోలు ఏప్రిల్ 27 (తరణం బ్యూరో) మేలో జరగనున్న పార్లమెంటు , అసెంబ్లీ ఎన్నికలలో అర్హులందరూ తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి .ఏ.ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగం, దాని ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం కొత్తపట్నం మండలంలోని పల్లెపాలెం బీచ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని కలెక్టర్ చెప్పారు. అందుకే జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు (స్వీప్) నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని 85 ఏళ్లు పైబడిన వృద్ధులకు హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కూడా ఎన్నికల సంఘం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని స్థానికుల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఓటు ప్రాధాన్యత వివరించేలా బీచ్ లో ఏర్పాటు చేసిన సైకత శిల్పం, సెల్ఫీ పాయింట్ స్థానికులను, పర్యాటకులను ఆకట్టుకుంది. సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫొటో దిగి త్రివర్ణ పతాక రంగులను పోలిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్లు బి.రవి, జ్యోతి, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖరరెడ్డి, ఆర్.డి.ఓ. మరియు ఒంగోలు రిటర్నింగ్ ఆఫీసర్ జి.వి. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి గెలిపే ధ్యేయంగా పనిచేయాలి

## ఏమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఖానాపూర్ఏప్రిల్ 27(తరణం బ్యూరో ) అదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుగుణ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు ఖానాపూర్ పెంబి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలొ శనివారం పాల్గొన్న సందర్బంగా మాట్లాడారు ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సుగుణక్క ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు బూత్లా వారిగా సైనికుల్లాగా పని చేయాలని మనస్పర్ధలు పక్కన పెట్టి కుటుంబ సభ్యుల్ల కలిసి పని చేయాలని కోరారు ఈ ఎన్నికలు కీలకమైనవని సమావేశంలో పాల్గొన్న పార్టీ ఇంచార్జి సత్తు మల్లేష్ మాట్లాడుతూ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారూ ఈ కార్యక్రమనికి మండల అధ్యక్షులు ధోనీ కెని దయనంద్ అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం పట్టణ బాధ్యతలు కలిసి కట్టుగా తీసుకొని ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ లీడ్ ఇచ్చేలాగా కృషి చేస్దమన్నారు ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే రేఖ నాయక్ మైనార్టీ విభాగం జిల్లా ఇంచార్జి జునేద్ మెమెన్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, పార్టీ మండల జనరల్ సెక్రెటరీ శబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ కో అప్షన్ యూసుఫ్ ఖాన్,కౌన్సిలర్ లు నాయకులు కుర్మా



శ్రీనివాస్, కిషోర్ నాయక్,జన్నారపు శంకర్,అమనుల్లా ఖాన్,సచిన్మైనార్టీ మండల అధ్యక్షుడు సలీం ఖాన్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షౌకత్ పాషా,ఆయుబ్,మిర్జా,నెరేళ్ల సత్యనారాయణ,శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు

28.04_Thur-Tharanam 1-8.qxd 4/27/2024 8:22 PM Page 6



# వెంకటగిరి లో స్వర్ణాంధ్ర సాకార యాత్ర బహిరంగ సభ సక్సెస్..

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ





నెల్లూరు ఏప్రిల్ 27(తరణం బ్యూరో )జగన్ ఇచ్చిన హామీలు చాలావరకు నెరవేర్చలేదని, మేనిఫెస్టో అపోత కల్పన అని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తనయుడు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ధజమెత్తారు. టిడిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీ, బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ. మా నాన్న తారక రామారావు ముఖ్యమంత్రి హయంలో పేద ప్రజలకు ఎన్నో అద్భుతాలు పుట్టించారని ఎస్సీ బీసీలను అసెంబ్లీ వరకు తీసుకెళ్ల ఘనత దివంగత ముఖ్యమంత్రి తారక రామారావుకి దక్కుతుంది. జగన్ ప్రభుత్వంలో నా ఎస్సీ నా బీసీ నా మైనారిటీలను అంటున్నారు. ఒకరికైనా మంచి చేసిన పాపం పోలేదు, ఎమ్మెల్యే డ్రైవర్ను డోర్ డెలివరీ చేశారు. దానికి సిద్ధమా, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది. వెంకటగిరి చేనేత కార్మికులకు కంపెనీలు తీసుకొస్తాం అన్నారు.మే 31న జరగబోయే ఎన్నికల్లో వెంకటగిరి ఎమ్మెల్యే గా కురుగొండ్ల రామకృష్ణ, బిజెపి ఎంపీ అభ్యర్థిగా నిలిచిన వరప్రసాదరావును అధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బాలకృష్ణ నిర్వహించిన బహిరంగ సభకు నియోజకవర్గంలోని వెంకటగిరి, బాలాయపల్లి, దక్కిలి, సైదాపురం తదితర మండలాల నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు.

# మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వండి-

## ప్రచారంలో మండిపల్లి కుటుంబ సభ్యులు





అన్నమయ్య ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట 20,21వవార్డులో మండిపల్లి కుటుంబ సభ్యులు మండిపల్లి రాహుల్ రెడ్డి గారు, శ్రీలత రెడ్డి గారు, శ్రీవిద్యా గారు,గారు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ కి మద్దత్తు ఇచ్చి రాముడు పాలన తీసుకు రావాలని కోరారు .మండిపల్లి రాహుల్ రెడ్డి కి,శ్రీలత రెడ్డి కి,విద్యా రెడ్డి కి స్వాగతం పలికిన వార్డు నాయకులు .వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని ,పువ్వు గుర్తుపై ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు .ఈ కార్యక్రమం లో 20వార్డు కౌన్సిలర్ మదన్ మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పి లక్ష్మి,సతీష్ రెడ్డి,రమణ, విశ్వనాథ మరియు వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాలి పరిశీలకులు

## రాజేంద్ర విజయ్



నిర్మల్ ఏప్రిల్, 27(తరణం బ్యూరో )పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ అధికారులను ఆదేశించారు.శనివారం నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్, ఎస్పీ జానకి షర్మిల పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. నిర్మల్ పట్టణంలోని ఎన్టిఆర్ స్టేడియంలోని ఈవీఎం స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమయ పాలన పాటిస్తూ షిఫ్టుల వారిగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు, పోలింగ్ కేంద్రాల కు సంబందించిన వివరాలు, ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాజులపేట్ పంచశీల్ కళాశాల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో గల ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యాలను ఆయన పరిశీలించారు. వికలాంగ ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ర్యాంప్ సౌకర్యం ఉండాలని సూచించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం భైంసా పట్టణంలోని శిశుమందిర్ లో గల పోలింగ్ కేంద్రం 151 ను పరిశీలించి అధికారులకు సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం భైంసా ఏఎస్పీ కార్యాలయంలో పోలీస్ అబ్జర్వర్ రాజేష్ కుమార్ సక్సేనా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఎస్పీ, ఎఎస్పీ లతో కలిసి సాధారణ పరిశీలకులు రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఎలాంటి ఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం ముధోల్ లో గల ఈవీఎం స్ట్రాంగ్ రూం ను అధికారులతో కలిసి సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ పరిశీలించారు. రిజిస్టర్ లో ఆయన సంతకం చేసారు. ఈవిఎం స్ట్రాంగ్ రూం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు, విధులు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఫలితాలు హర్షణీయం ఆశిష్ సంగ్ వాన్



ఏప్రిల్, 27 (తరణం బ్యూరో ) కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంతోషం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం 88.42 శాతం, ఇంటర్ రెండవ సంవత్సరం 93.06 శాతంతో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో జిల్లా కేజీవీబీ ల విద్యార్థులు మొదటి స్థానం సాధించడం ఎంతో గొప్పవిషయమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ, సిలబస్ ను కూడా సకాలములో పూర్తి చేయడం వలన రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన కెజిబివి స్పెషల్ ఆఫీసర్, పిజిసిఆర్టి లను అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు వారి ఎదుగుదలను ప్రోత్సహించాలని, మున్ముందు మరింత మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అలాగే ఫెయిల్ అయినా విద్యార్థులు దిగులు చెందకుండా వచ్చే సంవత్సరం కష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలని అన్నారు. కెజిబివి లలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అవసరమైన పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తీ చేసేలా ఎస్.ఓ లు పర్యవేక్షించాలని సూచించారు. అలాగే ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు మే 13 న పోలింగ్ రోజున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈవో రవీందర్ రెడ్డి, కేజీబీవీ కళాశాలల ప్రత్యేక అధికారులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. 652 ఫిర్యాదులకు పరిష్కారం

## -జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!
## -కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...
## 657 ఫిర్యాదులకు 652 పరిష్కారం,
## రూ.3,81,75,405 ల నగదు,
## రూ.7,66,49,987 ల విలువైన లిక్కర్,
## ఇతర వస్తువుల సీజ్
## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్
## వి.విజయ్ రామరాజు



కడప, ఏప్రిల్ 27 (తరణం బ్యూరో)జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 657 ఫిర్యాదులు అందగా.. 652 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 27-04-2024 (శనివారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 656 ఫిర్యాదులు అందగా.. 652 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని 5 ప్రోగ్రెస్ లో ఉన్నాయి అని అన్నారు. సి.విజిల్ ద్వారా మొత్తం 409 కేసులు నమోదు కాగా అందులో 254 నిజనిర్ధారణ కాగా, 155 నిరాధారమైనవిగా గుర్తించడమైనది అని అన్నారు.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (27-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,81,75,405 ల మేర నగదు, రూ.7,66,49,987 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అలాగే 1,136 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగింది అని అన్నారు.

# కడపకు చేరిన నిరుద్యోగ చైతన్య యాత్ర

## -కడప ఆఫీసర్స్ క్లబ్ వద్ద జరిగిన సభకు
## నిరుద్యోగ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు
## డిఎం ఓబులేసు యాదవ్ అధ్యక్షతన
## -నిరుద్యోగ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ సిద్దిక్




కడప ఏప్రిల్ 27 (తరణం విలేకరి) కడప ఆఫీసర్స్ క్లబ్ వద్ద జరిగిన సభకు నిరుద్యోగ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ అధ్యక్షతన నిరుద్యోగ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ సిద్దిక్ నిరుద్యోగ చైతన్య యాత్ర నిర్వహించారు.నిరుద్యోగ జేపీసీ చైతన్య యాత్రకు టిడిపి బులిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ టిడిపి జిల్లా నాయకులు రెడ్డయ్య యాదవ్ సంఘీభావం తెలిపారు.వైసీపీని ఇంటికి పంపియ్యడానికి నిరుద్యోగులంతా ఏకమయ్యాం అని అన్నారు. హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టమన్నావు అడుగుతే అరెస్టులు చేశావు అని అన్నారు. నేను విన్నాను నేను ఉన్నాను నిరుద్యోగులు భరోసా నేను అన్నావు ఐదు సంవత్సరాలలో ఒక్క నోటిఫికేషన్ అయిన వదిలవా అని ప్రశ్నించారు.మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండర్ వైన్ షాపు లేకి వచ్చాయి గాని నిరుద్యోగులకు మాత్రం రాలేదన్నారు . ఈ రాష్ట్రంలో 1345 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాలేదని ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు . మీ ఇంట్లో న్యాయం జరిగి ఉంటే నాకు ఓటు వేయమన్నావు 40 లక్షల మంది నిరుద్యోగులను ఇచ్చిన మాట ఇచ్చి తప్పిన నీకు ఓటు వేయాలా అని ప్రశ్నించారు.మాకు కావాలి జాబ్ క్యాలెండర్.. మాకు రావాలి మెగా డీఎస్సీ అనే వినాదంతో ముందుకెళ్లారు. నిరుద్యోగులను చేసిన మోసాలను అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు నిరుద్యోగులలో ప్రజలలో వైసిపిని ఎండ కట్టడానికే నిరుద్యోగ చైతన్య యాత్ర చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక హోదా అనే మాట అధికారం వస్తానే మరిచిపోయిన జగన్ నీకు ఓటు వేయాలా అని ప్రశ్నించారు. విభజన చట్టంలోని కడప ఉక్కు రెండుసార్లు శంకుస్థాపనకే పరిమితమైంది అని అన్నారు.

28.04_Thur-Tharanam 1-8.qxd 4/27/2024 8:22 PM Page 7



# గుడి వద్ద తీవ్ర గాయాలతో యువకుడు



ఒంటిమిట్ట ఏప్రిల్ 27 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండలం సాలాబాద్ అంకాలమ్మ గుడికి సమీపంలో యువకుడు తీవ్ర గాయాలు, రక్తపు మడుగులో పడివున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. క్రికెట్ గ్రౌండ్ లో తీవ్ర రక్తస్రావంతో పడి ఉన్న యువకుడిని చూసి గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 108కు సమాచారం అందించి కడప రిమ్స్ కు తరలించారు. క్షతగాత్రుడు సిద్దవటం మండలానికి చెందిన మౌలాలిగా గుర్తించారు. ఆయన మేనమామ షరీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తుల అటెంప్ట్ మర్డర్ కింద కేసు నమోదు చేశారు. ఆటోమేటిక్ సిఐ పురుషోత్తమ రాజు, ఎస్సై మధుసూదనరావు కడప రిమ్స్ కు వెళ్లి క్షతగాత్రున్ని పరిశీలించారు. ఈ సంఘటనకు ఆర్థిక వ్యవహారాల, లేక మరి ఏమైనా ఇతర కారణాలు ఉన్నాయా అని విచారంలో తెలియాల్సి ఉంది.

# రామసముద్రం మండలంలో వైకాపా విస్తృత ఎన్నికల ప్రచారం.

## వైఎస్ఆర్సిపి అమలు చేసేవే మేనిఫెస్టోలో చెప్పింది.
## వ్యవసాయం, విద్య వైద్యం, మౌలిక సదు పాయాల కల్పన కు ప్రాధాన్యత.
## నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్.



మదనపల్లి ఏప్రిల్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలంలో వైకాపా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వైఎస్ఆర్సిపి అమలు చేసేవే మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ అన్నారు. ముఖ్యం గా వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదు పాయాల కల్పన కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. శుక్రవారం మరియు శనివారం రామ సముద్రం మండల కేంద్రం తో పాటు నారి గాని పల్లి, ఎలకపల్లి, కమ్మవారి పల్లి మరియు కాపల్లి పంచాయతీలలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఎన్నికల ప్రచారం కొన సాగించారు. అలాగే ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కనపత్రాలు పంచిపెట్టి పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ తమ విజయానికి తోడ్పాటు నివ్వాలని కోరారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పరిపాలనలో ప్రజలకు చేసేవే చెప్పడం తో పాటు అమలు చేసి చూపడం జరిగిందని వెల్లడించారు. ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టో లోను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయగలిగినవి మాత్రమే చెప్పడం జరిగిందన్నారు. అధికారం కోసం ప్రతిపక్షాలు అమలు చేయలేని హామీలను గుప్పించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని వాటిని విశ్వసించవద్దని ప్రజలను కోరారు. పేద రికం నిర్మూలన, గ్రామ స్వరాజ్యం తో పాటు ప్రతి ఒక్కరూ చదువుకొని ఉజ్వల భవిష్యత్తును అందుకునే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పారు. కావున ఎన్నికల్లో ప్రజలంతా తిరిగి జగన్మోహన్ రెడ్డిని గెలిపించడం తో పాటు, నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ నంద కిషోర్, సింగల్ విండో చైర్మన్ కేశవ రెడ్డి, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులుగా అతి కారి కృష్ణ



సిద్ధవటం ఏప్రిల్ 27 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారికృష్ణ తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులుగా ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం నియమించారు.ఆయన కు బాధ్యతలు అప్పగించడంపై కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడింది రాజంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు అధిష్టానం గుర్తించి ఆయనకు బాధ్యతలు అప్పజెప్పిందని పార్టీ కార్యకర్తలు తెలియజేశారు ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కృష్ణ మాట్లాడుతూ అధిష్టానం అప్పగించిన పని పార్టీ విధేయులుగా అంకితభావంతో తిరుపతి నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతానని తిరుపతి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని ఆయన అన్నారు

# ప్రభుత్వఉద్యోగ కల్పనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది

## రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి



కడప ఏప్రిల్ 27 (తరణం విలేకరి)ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ చైతన్య బస్సు యాత్ర శనివారం కడపకు విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 40 లక్షల మంది నిరుద్యోగ యువతకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా పోలీస్ రిక్రూట్మెంట్ జరపకుండా మెగా డీఎస్సీ వదలక నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల సమయం వయసు యువతకు వృధా అయిందని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి యువత సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులతో జీవితాలతో చెలగాటం ఆడుకున్న జగన్ సర్కార్ కు చరమగీతం పాడాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ శాఖలో ఖాళీ ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తాం, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం, మెగా డీఎస్సీ నిర్వహిస్తాం, పోలీస్ రిక్రూట్మెంట్ జరుగుతాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ సిద్ధిక్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిఎం ఓబులేసు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు లోకేష్, మహేంద్ర, వర్ధన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగాధ్వజస్తంభ ప్రతిష్ట.



కమలాపురం, ఏప్రిల్ 27(తరణం విలేకరి) కమలాపురం మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ట, వైభవంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఎర్రగుడిపాడు గ్రామంలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో విమాన గోపురం, ధ్వజస్తంభ ప్రతిష్ట, కుంభమేళా కార్యక్రమం వేద పండితుల మంత్రా ఉచ్చారణ మధ్య, భాజా భజంత్రీల వాయిద్యాలతో కన్నుల పండగ కమనీయంగా జరిగిందని ఆలయ కమిటీ తెలిపారు. శనివారం ఉదయం నుంచి గోపూజ ఆలయ మూల విగ్రహా నకు పంచామృత అభిషేకాలు, కలశరాధనలు, ధ్వజస్తంభ ప్రతిష్ట,, కుంభమేళా కుంభాభిషేకములు, కన్నుల పండగ గా ఋత్వికులు నిర్వహించారు. ఆదివారం ఉదయంరుద్రాభిషేకములు, పూర్ణాహుతి, కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు పూజా కార్యక్రమం అయిన తర్వాత మధ్యాహ్నం అన్న ప్రసాదం వినియోగం జరుపుతున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. కాశీ విశ్వనాథ ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం వల్ల గ్రామంలో పండగ వాతావరణం లో గ్రామస్తులు అందరూ ఆనంద ఉత్సాహాలతో అన్నపూర్ణకాశీ విశ్వేశ్వర స్వామి కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# విశ్రాంత డాక్టర్లచే పండుగ లా శ్రీరామనవమి శ్రీ కోదండ సీతరాముల కల్యాణోత్సవం.



మదనపల్లి ఏప్రిల్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పుంగనూరు నియోజకవర్గం సదుము మండలం రామాపురం ఎస్సీ కాలనీ లో డాక్టర్ అనురాధ, డాక్టర్ డి. నారాయణ ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరు కలిసి శ్రీరామనవమి మహోత్సవం మరియు శ్రీ కోదండ సీతారాముల కల్యాణోత్సవాన్ని శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు. రామాపురం లో నిరుపేద కుటుంబం లోని పెద్దలందరూ కష్టపడి తమ పిల్లలను చదివించడం తో ప్రతి ఇంటిలోను ఉద్యోగస్తులు ఉండటం విశేషం. ప్రతి సంవత్సరం అనవాయితీగా శ్రీరామ నవమి ని పురస్కరించుకొని ఉద్యోగస్తులు అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున కళ్యాణోత్సవం నిర్వహిస్తు ఉండడం తో పరిసర గ్రామాలకు రామాపురం ఆదర్శం నిలిచింది. అదే విధంగా అంబేద్కర్ జయంతిని ఇదే రోజు నిర్వహించడం విశేషం. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశీస్సులతో తమ గ్రామం లో ప్రతి కుటుంబంలో డాక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగస్తులు కలిగి ఉండటం గర్వం గా ఉందని ఇదంతా తల్లిదండ్రులు గొప్పతనమేనని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డి.నారాయణ, ఎం. రామచంద్రయ్య లు తెలిపారు.

# జమీయతుల్ ఉలమా రాయచోటి వారి ఆధ్వర్యంలో ఉచిత వడుగుల కార్యక్రమం





అన్నమయ్య ఏప్రిల్ 27( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో జమీయతుల్ ఉలమా రాయచోటి వారి ఆధ్వర్యంలోగత 43 సంవత్సరాలు గా ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగీర్ తెలిపారు. ఈ సంవత్సరం స్థానిక షాహీ షాది ఖాన లో ఏప్రిల్ 27, 28 తేదీలలో ఉచిత వడుగుల కార్యక్రమం విజయవంతం గా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. మొదటి రోజైన శనివారం సుమారు 300 మంది మైనారిటీ పిల్లల కు ఉచితంగా వడుగులు చేయించడమైనది... ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగీర్ మాట్లాడుతూ బయట వడుగులు స్వంత ఖర్చులతో చేయించుకుంటే 2000 నుండి 5000 వరకు ఖర్చు అవుతుందన్నారు. వీరి ఆధ్వర్యంలో సుమారు 6 నుంచి 10 లక్షలు విలువచేసే కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్న జమీయత్ సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జమీయతుల్ ఉలమా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు ఇందాదుల్లా ఖాస్మి, ఆజాద్ ఎడ్యుకేషనల్ మరియు మైనారిటీ అసోసియేషన్ అధ్యక్షులు షాహుల్ హమీద్, సభ్యులు యూసుఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

28.04_Thur-Tharanam 1-8.qxd 4/27/2024 8:22 PM Page 8



# నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-మొత్తం 251 అభ్యర్థులు, 364 నామినేషన్లు దాఖలు**

**-97 అభ్యర్థులు/ 134 నామినేషన్లు తిరస్కరణ**

**-155 మంది/ 230 నామినేషన్లు ఆమోదం**



కడప, ఏప్రిల్ 26 (తరణం బ్యూరో ) : నామినేషన్ పత్రాల పరిశీలన ) లో.. 97 మందికి చెందిన 134 నామినేషన్లను పలు కారణాల వల్ల తిరస్కరించగా.. 155 అభ్యర్థులకు చెందిన 230 నామినేషన్లు సరైనవిగా ధృవీకరించడం జరిగిందని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అభ్యర్థులు ధాఖలు చేసిన సంబందిత నామినేషన్ పత్రాలను శుక్రవారం (26-04-2024) ఆయా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, పరిశీలకుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. కడప పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో.. జిల్లా ఎన్నికల అధికారి, కడప పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో, జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సజావుగా జరిగిందన్నారు.సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా 16-04-2024 నుండి 25-04-2024వ తేదీ వరకు కడప పార్లమెంటుతో పాటు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాలతో కలిపి జిల్లా వ్యాప్తంగా మొత్తం 251 మంది అభ్యర్థులు, 364 నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందన్నారు. పరిశీలన అనంతరం మొత్తం 79 అభ్యర్థులకు సంబంధించిన 134 నామినేషన్లు పలు కారణాల వల్ల తిరష్కరించగా.. 155 మంది అభ్యర్థులకు చెందిన 230 నామినేషన్ పత్రాలను సరైనవిగా ఆమోదించడం జరిగిందన్నారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లా ఎన్నికల జెనరల్ పరిశీలకులు కునాల్ సిల్కు పర్యవేక్షణలో.. దాఖలు చేసిన ప్రతి నామినేషన్ పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు అన్నీ సరిగా సబ్మిట్ చేసిన నామినేషన్లను ధృవీకరించగా.. అభ్యంతరాలు ఉన్న వాటిని తిరస్కరించడం జరిగిందన్నారు. కాగా... నామినేషన్ల పరిశీలన కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు ఆయా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారుపార్లమెంట్ నియోజకవర్గ జాబితా21 - కడప పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 32 మంది అభ్యర్థులకు గాను 47 నామినేషన్ పాత్రలు దాఖలు కాగా.. పత్రాలు సరిగా లేని 18 మంది అభ్యర్థులకు చెందిన 20 నామినేషన్లను తిరస్కరించగా 14 మంది అభ్యర్థులకు చెందిన 27 నామినేషన్లను ఆమోదించడం జరిగిందిఅసెంబ్లీ నియోజకవర్గాలు124 - బద్వేలు (ఎస్సి) నియోజకవర్గానికి సంబంధించి 28 మంది అభ్యర్థులకు గాను 38 నామినేషన్లు దాఖలు కాగా.. పత్రాలు సరిగా లేని 10 మంది అభ్యర్థులకు చెందిన 14 నామినేషన్లను తిరస్కరించగా 18 మంది అభ్యర్థుల 24 నామినేషన్లను ఆమోదించడం జరిగింది126 - కడప నియోజకవర్గానికి సంబంధించి 39 మంది అభ్యర్థులకు గాను 59 నామినేషన్ పత్రాలు దాఖలు కాగా.. పలు కారణాల వల్ల.. 25 మంది అభ్యర్థులకు చెందిన 32 నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. అలాగే 14 మందికి చెందిన 27 నామినేషన్లను ఆమోదించడం జరిగింది.129 - పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి 33 మంది అభ్యర్థులకు గాను 53 నామినేషన్ పత్రాలు దాఖలు కాగా.. పలు కారణాల వల్ల ముగ్గురు అభ్యర్థులకు చెందిన 10 నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. అలాగే.. 30 మంది అభ్యర్థులకు చెందిన 43 నామినేషన్లను ఆమోదించడం జరిగింది. 130 - కమలాపురం నియోజకవర్గానికి సంబంధించి 24 మంది అభ్యర్థులకు గాను 35 నామినేషన్ పత్రాలు దాఖలు కాగా.. పలు కారణాల వల్ల 13 మంది అభ్యర్థులకు చెందిన 24 నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. అలాగే.. 11 మంది అభ్యర్థులకు చెందిన 11 నామినేషన్లను ఆమోదించడం జరిగింది. 131 - జమ్మలమడుగు నియోజకవర్గానికి సంబంధించి 33 మంది అభ్యర్థుల నుండి 46 నామినేషన్ పత్రాలు దాఖలు కాగా.. పలు కారణాల వల్ల 10 మంది అభ్యర్థులకు చెందిన 12 నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. అలాగే.. 24 మంది అభ్యర్థులకు చెందిన 34 నామినేషన్లను ఆమోదించడం జరిగింది. 132 - ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి 34 మంది అభ్యర్థులకు గాను 45 నామినేషన్ పత్రాలు దాఖలు కాగా.. పలు కారణాల వల్ల 13 మంది అభ్యర్థులకు చెందిన 15 నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. అలాగే.. 21 మంది అభ్యర్థులకు చెందిన 30 నామినేషన్లను ఆమోదించడం జరిగింది. 133 - మైదుకూరు నియోజకవర్గానికి సంబంధించి 28 మంది అభ్యర్థులకు గాను 41 నామినేషన్ పత్రాలు దాఖలు కాగా.. వివిధ కారణాల వల్ల 5 మంది అభ్యర్థులకు చెందిన 7 నామినేషన్లను తిరస్కరించడం జరిగింది. అలాగే.. 23 మంది అభ్యర్థులకు చెందిన34 నామినేషన్లను ఆమోదించడం జరిగింది. ఈ నామినేషన్ పత్రాల పరిశీలనలో.. జిల్లా సహాయ ఎన్నికల అధికారి గంగాధర్ గౌడ్, నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు, ధ్రువీకరించబడిన ప్రతినిధులు, ఎన్నికల ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాల పై సమీక్ష






కడప ఏప్రిల్ 26 (తరణం బ్యూరో) :- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు గారి ఆధ్వర్యంలో తన ఛాంబర్ నందు జిల్లా మాతృ మరణాల కమిటీ సమావేశం నిర్వహించారు. 27.03.2024 వ తేది కడప పట్టణములోని యఱ్ఱముక్కపల్లికి చెందిన అనూరాధ అను బాలింత ప్రసవం తర్వాత మరణించడానికి గల కారణాలను ఆరాతీశారు. సంబంధిత పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు మరియు సిబ్బంది అందించిన సేవలు గూర్చి, అలాగే ప్రసవం జరిగిన ప్రైవేట్ నర్సింగ్ హోం సేవలు మరియు రిమ్స్ యందు అందించిన సేవల గూర్చి నివేదికలు, సమాచారం సేకరించి ప్రసవం తర్వాత అధిక రక్తస్రావం కావడమే (%ౖలా౦%) మరణకారణమని తెలియ చేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారు మాట్లాడుతూ ప్రసవం తర్వాత అధిక రక్తస్రావం అయిన యెడల సరైన చర్యలు చేపట్టాలని స్పెసిలిస్ట్ వైద్యులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన రక్తము అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన కేసులను వెంటనే జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. జిల్లాలో మాతృ మరణాలు జరుగకుండా అన్ని స్థాయిలో సరైన సేవలు అందించాలని తెలియ చేసారు. ఈ సమావేశంలో మాతృ మరణాల కమిటీ సభ్యులు డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ జిల్లా టీకాల అధికారి, డాక్టర్ లక్ష్మి సుశీల స్త్రీల వ్యాధి నిపుణుల విభాగాధిపతి, డాక్టర్ సునీల్, డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ ఆనంద్ బాబు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ప్రైవేట్ నర్సింగ్ హోం వైద్యులు, రిమ్స్ వైద్యులు, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారిని అరుణ కుమారి తదితరులు పాల్గొన్నరు.

# న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్**






కడప, ఏప్రిల్ 27 (తరణం ప్రతినిధి)కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ కడప నగరం జిల్లా పరిషత్ దగ్గర గల ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహమును విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాధలు అభాగ్యులు, బిక్షాటన చేసే మహిళల కోసం, పురుషుల కోసం, రోడ్డు పక్కన బస్టాండు రైల్వే స్టేషన్ బహిరంగ ప్రదేశాలలో నివసిస్తున్న మహిళలు పురుషుల కోసం, వివిధ ప్రాంతాల నుండి ఆసుపత్రి నిమిత్తం వైద్యం కోసం పట్టణానికి వచ్చే నిరుపేదల కోసం, ఒంటరి మహిళలు అనాధ మహిళలు ముసలి వారి కోసం చిన్నపిల్లల కోసం, ఇంటి వసతి లేక బహిరంగ ప్రదేశాలలో నివసించేవారు, వివిధ ప్రాంతాల నుండి పనులు చేసుకోవడానికి వచ్చిన వలస కూలీల కోసం, వివిధ ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులు హాస్టల్ ఫీజు రూమ్ రెంట్ మెసేజ్లు చెల్లించలేక ఇబ్బంది పడే విద్యార్థుల కోసం ప్రభుత్వము వారు ఉచిత నిరాశ్రయుల వసతి గృహాలు ఏర్పాటు చేశారు. ఉచిత న్యాయ సహాయము, న్యాయ సహాయము రక్షణ సలహా వ్యవస్థ ను వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. సీనియర్ సిటిజన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 పైన అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో షెల్టర్ హోమ్ నిర్వాహకులు మరియు షెల్టర్ హోమ్ లో ఉన్న వారు పాల్గొన్నారు.

## మే 01వ తారీకున లబ్ధిదారులకు పెన్షన్ లు అందివ్వండి

**- ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డా బి జయనాగేశ్వర రెడ్డి**



కర్నూల్ ఏప్రిల్ 27 ( తరణం బ్యూరో )ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా బి వి జయనాగేశ్వర రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక ఎమ్మిగానూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ని కలిసి మే 01వ తారీకున వృద్దులు, వితంతువులు, వికలాంగులు మరియు పెన్షన్ లబ్ధిదారులందరికీ సకాలంలో ఇంటిదగ్గరే పంపిణి చేసే విధంగా ముందస్తు చర్యలు తీసుకొని పెన్షన్ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చుడాలని ఎంపిడిఓ ని కలిసి వినతి పత్రం సమర్పించారు . అరాచక పాలన అంతం కూటమి పంతం - జగనాసుర రక్త చరిత్ర అనే ఎన్డీఏ కూటమి చార్జిషీట్ ను కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సురేష్ , బీజేపీ పార్టీ నాయకులతో కలిసి పని చేస్తున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డా బి వి జయనాగేశ్వర రెడ్డి, తెలిపారు

# నిల్వల ను ప్రతి రోజు చూసుకోవాలి :

**నోడల్ అధికారి చంద్ర నాయక్**



అన్నమయ్య ఏప్రిల్ 27(తరణం బ్యూరో)ప్రభుత్వ మద్యం దుకాణాలలో పని చేసే సూపర్ వైజర్లు నిల్వ గల మద్యం స్టాకు ను ప్రతి రోజు తనిఖీ చేస్తూ ఉంటే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉంటుందని ఆ న్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ సంభందిత సిబ్బంది కి సూచనలు జారీ చేసారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శని వారం గాలి వీడు మండలం లోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచు కోవాలన్నారు.మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని చెక్ పోస్టు తో పాటు ప్రభుత్వ మద్యం దుఖానాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్ ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. అలాగే ముందు రోజు అమ్మగా వచ్చిన నగదు సకాలం లో సంభందిత బ్యాంక్ ల నందు జమ చేస్తున్నారా లేదా అనేది కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ తనిఖీ లలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి, పోలీస్ సబ్ - ఇన్స్ పెక్టర్ గాయత్రీ, జి ఎస్ టి ఓ అధికారి హేమంత్ కుమార్ తో పాటు టీం సభ్యులు సుధాకర్,విజయ్ మరియు రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.